రైతు సంక్షేమాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

వెల్దండ, నవంబర్ 16 : రైతుల సంక్షేమాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. శనివారం శ్రీశైలం వెళ్లి తిరుగు హైదరాబాద్ వెళ్లే క్రమంలో వెల్దండలో జాతీయర హదారిపై మంత్రి కారు పంక్చర్ కావడంతో కాసేపు నిలపగా అక్కడే ఆరబెట్టి ఉన్న వడ్లను పరి శీలించి రైతులతో మాట్లాడారు.. వరి కొనుగోలు కేంద్రాల్లో ఏవైన సమస్యలుంటే వెంటనే పరిష్కరించాలని కలెక్టర్లకు సూచించారు. రైతులు కూడా నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. కొను గోలు కేంద్రాలకు ధాన్యం విక్ర యించి మద్దతుధర పొందాలన్నారు. దళారులను ఆశ్రయించి మోస పోకూడదన్నారు. సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలు తెలుసు కోవాలన్నారు. కార్యక్రమంలో వైఎస్‌రెడ్డి, ఖలీం, లక్ష్మయ్య, రామకృష్ణ, ఆనం ద్‌కుమార్ తదితరులు ఉన్నారు.

రోగులకు మెరుగైన సేవలందించాలి

సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో

డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి

అమ్రా బాద్, నవంబర్ 16 : ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ రోగులకు మెరు గైన వైద్యసేవలందించాలని డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని అమ్రాబాద్, మన్ననూర్ దవాఖానలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ రికార్డులనుఢ పరిశీలించి వైద్య సేవలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ వైద్యా ధికారి తారా సింగ్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉమామహేశ్వర ఆలయం సందర్శన

అచ్చంపేట రూరల్, నవంబర్ 16 : ఉమామహేశ్వరాన్ని శనివారం డీఎం హెచ్‌వో స్వరాజ్యలక్ష్మి దర్శించుకొని పాపనాశనిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన పూజలు చేశారు. అనంతరం నిత్యాన్నదాన సత్రంలో అన్నప్రసాదాలు స్వీకరించారు. ఆమె వెంట డిప్యూటీ డీఎం హెచ్‌వో తారా సింగ్, ఫార్మాసిస్టు శ్రీనివాసులు ఉన్నారు. కార్యక్రమంలో ఆలయచైర్మన్ బీరం మాధవ రెడ్డి, ఈవో శ్రీనివాసరావు, వినోద్‌కుమార్, పవన్, ప్రధానఅర్చకుడు వీరయ్యశాస్త్రి, రవీందర్, రామకృష్ణ, లక్ష్మయ్య పాల్గొన్నారు.

వైద్యసేవలకు దూరంగా గోపాలమిత్ర కేంద్రం

గోకారంలో గోపాలమిత్ర కేంద్రం

చారకొండ, నవంబర్ 16 : మండలంలోని గోకారంలో పాడి పశువులు రోగాల బారిన పడితే చికిత్స అందించడానికి నిర్మించిన గోపాలమిత్ర భవనం సిబ్బంది నిర్లక్ష్యంతో పశువైద్య సేవలకు దూర మైంది. ప్రభుత్వం లక్షలు వెచ్చించి పశువుల చికిత్స కోసం నిర్మించిన భవనాలను గోపాలమిత్ర సిబ్బంది తమ సొంత పనులకు ఉపయోగించుకుం టున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక పోవడంతో గోపాలమిత్ర తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పశువుల వైద్యం కోసం నిర్మించిన భవనాన్ని వినియోగంలోకి తీసుకొచ్చి పశువైద్యం అందుబా టులోకి తీసుకురావాలని రైతులు కోరు తున్నారు.

రైల్వేబోర్డు సభ్యుడిగా ధర్మానాయక్

ధర్మానాయక్

అచ్చంపేట రూరల్, నవంబర్ 16 : నల్లప్రాంతానికి చెందిన ధర్మానాయ క్‌ను కేంద్రరైల్వేబోర్డు సభ్యుడిగా నియ మించినట్లు ఉత్తర్వులను జారీ చేసినట్లు శనివారం రాత్రి ధర్మానాయక్ తెలిపారు. డివిజనల్ రైల్వే యూజర్స్‌కన్సల్టీవ్ కమిటీ (డీయుఆర్‌సీసీ) హైదరాబాద్ రీజియన్‌గా మెంబర్‌గా నియమించారు. ధర్మానాయక్ గతంలో బల్మూరు జెడ్పీటీసీగా, పాలిశెట్టిపల్లి సర్పం చ్‌గా సేవలందించారు.

ట్రాక్టర్ ఢీకొని వృద్ధుడి దుర్మరణం

కోడేరు, నవంబర్ 16 : రోడ్డుపై వెళ్తున్న వృద్ధుడిని వేగంగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొని మృతిచెందిన ఘటన చోటు చేసుకున్నది. గ్రామస్తులు, పోలీసుల కథనం ప్రకారం.. మండలకేంద్రానికి చెందిన చిన్నమల్లయ్య(75) వృద్ధుడు శనివారం మధ్యాహ్నం కోడేరులోని శ్రీకాంతాచారి విగ్రహం వద్ద ఉన్న ప్రధాన రోడ్డుపై నుంచి తనింటికి కాలినడకను వెళ్తుండగా జనుంల్లి నుంచి కోడేరు వైపు వేగంగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొట్టింది. ప్రమాదంలో చిన్నమల్లయ్య తలకు తీవ్రంగా గాయమై రక్తస్రావమైంది. వెంటనే గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వృద్ధుడిని వెంటనే ద వాఖానకు తరలించారు. చికిత్స పొం దుతూ మృతిచెందినట్లు తెలిపారు. డ్రైవర్, ట్రాక్టర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసున మోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కల్వకుర్తి రూరల్, నవంబర్ 16 : మండలంలోని గుండూరు శివారు నుంచి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ శనివారం పట్టుబడినట్లు ఎస్సై మాధవ రెడ్డి పేర్కొన్నారు. పట్టుబడిన ఇసుక ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించి ట్రాక్టర్ డ్రైవర్ భగవంతుపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. అనుమ తులు లేకుండా ఇసుక తరలిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గుండాలలో తాసీల్దార్ పూజలు

వెల్దండ, నవంబర్ 16 : కార్తీక పౌర్ణమి సందర్భంగా శనివారం మండలంలోని గుండాలలో అంబారామలిం గేశ్వరస్వా మిని తాసీ ల్దార్ కార్తీ క్‌కుమార్ దంప తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో శివ పార్వ తులను దర్శించుకొని శివుడికి అభిషేకం చేశారు. అనంతరం తాసీల్దార్ దంపతులకు అర్చకులు శాలువా తోసన్మానించి ఆశీర్వదించారు. కార్యక్రమంలో అర్చకులు కృష్ణయ్య, శివకుమార్, సురేశ్, సంతోష్ భక్తులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

డాక్యుమెంట్ పోయినది

నేను అనగా రామగిరి శ్రీనివాసులు తండ్రి శంకరయ్య, 49 సం॥లు, వృత్తి టైలర్, ఇంటి నం.9-87/జి, చండూరు గ్రామం & మండలం, నల్గొండ జిల్లా. నా యొక్క ప్లాట్ ఒరిజినల్ డాక్యుమెంట్ నెం. 14287/08, ప్లాట్ నెం.26, సర్వే నెం. 448/ ఈ, తేది : 5-10-2024 నాడు నా యొక్క డాక్యుమెంట్‌ను కల్వకుర్తిలోని జిరాక్స్ సెంటర్‌లో జిరాక్స్ తీసుకున్నాను. మా ఊరికి వెళ్ళుచున్న సమయంలో ఒరిజినల్ డాక్యుమెంట్‌ను ఎక్కడో పడిపోయింది. నేను ఎంత వెతికినా దొరకలేదు. ఎవరికైనా దొరికినచో నా ప్లాట్ డాక్యుమెంట్‌ను ఇవ్వగలరని కోరుచున్నాను.
Cell:8919914787

WANTED

★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338958-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్లు ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ప్రజారోగ్యంపై కరదీపిక అభినందనీయం

- కలెక్టర్ బదావత్ సంతోష్

కరదీపికను విడుదల చేస్తున్న కలెక్టర్ సంతోష్

నాగర్‌క ర్నూల్, నవంబర్ 16 : ప్రజల ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ కార్యక్రమాలపై తెలు గులో కర దీపికను రూపొందించడం అభినంద నీయమని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం కలెక్టర్ చాంబర్‌లో 'ప్ర జారోగ్యం-కుటుంబ సంక్షేమం' అనే కర దీపికను కలెక్టర్ వైద్యారోగ్యశా ఖాధికారులతో కలిసి ఆవిష్కరించారు. పీహెచ్‌సీలో పనిచేస్తున్న వైద్యా ధికారులకు, పర్య వేక్షణ సిబ్బందికి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు కర దీపికలోని ప్రతి అంశం ఉప యోగపడుతుందన్నారు. రోజువారి విధుల నిర్వహణలో అత్యుత్తమ సేవలందిం చడానికి వారి సందేహాలను నివృత్తి చేసేందుకు వీలుంటుందని తెలిపారు. కార్యక్రమంలో డీఎం హెచ్‌వో స్వరాజ్యలక్ష్మి, డీపీవో రేణయ్య, ఏవో చారి, శ్రీను, జగన్, పార్వతమ్మ పాల్గొన్నారు.

48గంటల్లో డబ్బులు జమ

బిజినేపల్లి, నవంబర్ 16 : రైతులవద్ద ధాన్యం కొనుగోలు చేసిన 48గంటల్లోనే ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరు గుతుందని, కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం లట్టుపల్లి, మంగనూర్ గ్రామాల్లో బిజినేపల్లిలో అంగన్‌వాడీ కేంద్రాలను ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌తో కలిసి ఆక స్మికం గా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లా వ్యాప్తంగా వరి కొను గోలు ప్రక్రియ సాఫీగా జరుగుతున్నదని, రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్ర భుత్వం సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ వ స్తుందన్నారు. ఈ విషయంలో రైతులు అధైర్యప డాల్సి న అవసరం లేదన్నారు. ఎక్కడైనా సమస్యలుంటే త మ దృష్టికి తీసుకురావాలని, వెంటనే పరిష్కరిస్తామన్నారు. కష్టపడి పండించిన ధాన్యాన్ని మాయమాట లు చెప్పి దళారులకు అమ్మి రైతులు మోస పోవద్దన్నా రు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాల్లోని రికార్డులను పరి శీలించి మెనూప్రకారం పోషకాహారం అందించాలన్నారు. నాణ్యమైన గుడ్లు సరఫరా అయ్యేలా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్, సీఐ కనకయ్య గౌడ్, సీడీపీవో సంగీత, మల్లేశ్వరి, ఎస్సై శ్రీనివాస్, ఏపీఎం రజిత, కళావతి, నర్సిం హులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

జీడిపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

కల్వకుర్తి, నవంబర్ 16 : మండలంలోని జీడిపల్లిలో పీఏసీసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొను గోలు కేంద్రాన్ని శనివారం ఎమ్మెల్యే నారాయణరెడ్డి ప్రారంభించారు. అంతకు ముందు పట్టణంలోని పీఏసీసీఎస్ ఆధ్వర్యంలో సహకార సంఘం వారోత్సవాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి, పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం

లింగాల, నవంబర్ 16 : ధాన్యం కొను గోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం సింగిల్‌విండో కార్యాలయం ఆవరణలో చైర్మెన్ హన్మం త్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏ ర్పాటు చేసిన వరి కొను గోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రజితమల్లేశ్, ఉ మమ హేశ్వర దేవస్థాన కమిటీ చైర్మన్ మాధవ రెడ్డి, వైస్‌చైర్మన్ వెంకటగిరి, ఏపీఎం బాలస్వామి, వనజ, ముక్తార్ పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

ఉప్పునుంతల, నవంబర్ 16 : రై తులు దళారులను నమ్మి మోస పోవద్దని ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మామిళ్లపల్లి, మొల్గర, కంసానిపల్లి, తాడూర్, పెనిమిళ్ల గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్, సింగిల్‌విండో చైర్మన్ భూపాల్ రావు, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మన్ రజిత, పాల శీత లీకరణ కేంద్రంచైర్మన్ నర్సయ్య యాదవ్, ఆర్డీవో మాధవి తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేటలో

తిమ్మాజిపేట, నవంబర్ 16 : తిమ్మాజిపేట మండలం ఇప్పలపల్లిలో గొరిట పీఏసీసీఎస్ ఆధ్వర్యంలో వరి కోను గోలు కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. సింగిల్ విండో ఉపా ధ్యక్షుడు రాందేవ్‌రెడ్డి కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సీఈవో శ్రీను యాదవ్, డైరెక్టర్లు చంద్రశేఖర్‌రెడ్డి, నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఆలయాన్ని దర్శించుకున్న డీసీసీబీ చైర్మన్

అచ్చంపేట రూరల్, నవంబర్ 16 : ఉమామహేశ్వర ఆలయాన్ని శనివారం డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి దర్శిం చుకొని పాపనాశనిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారికి అభిషేకం అమ్మవారికి కుంకుమార్చనచేసి ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట ఆలయచైర్మన్ బీరం మాధవరెడ్డి మాజీ జెడ్పీటీసీ ప్రతా ప్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మెన్ విష్ణువర్ధన్‌రెడ్డి

నేటి నుంచి గ్రూప్-3 పరీక్షలు

- హాజరు కానున్న 9,478 మంది అభ్యర్థులు
- 33 కేంద్రాల్లో పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు

నాగర్‌క ర్నూల్, నవంబర్ 16: ఈ నెల 17,18 తేదీల్లో నిర్వ హించనున్న గ్రూప్-3 పరీక్షలకు జిల్లా అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా 9,478 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యేం దుకు 33 పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు చేశారు. అభ్యర్థులు ఉదయం 8:30 గంటలకే పరీక్షా కేంద్రాలకు హాల్‌టికెట్‌తోపాటు ఏదేని ప్రభుత్వ గుర్తిం పుకార్డుతో చేరుకోవాలి. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్-1, సాయంత్రం 3నుంచి 5:30గంటల వరకు పేపర్-2 పరీక్ష నిర్వహిం చనున్నారు. సోమవారం ఉదయం 10 నుంచి 12:30గంటల వరకు పేపర్-3 పరీక్ష నిర్వహిం చనున్నారు. 144 సెక్షన్ విధిం చనున్నారు. కేంద్రాల వద్ద ఆరోగ్య సిబ్బంది క్యాంప్ ఏర్పాటు చేయనున్నారు.

వినియోగదారుల హక్కులకోసం కృషి

నియామకపత్రం అందజేస్తున్న జిల్లా అధ్యక్షుడు హరీశ్

అచ్చంపేట రూరల్, నవంబర్ 16 : వినియోగదారుల హక్కులకోసం కృషి చేయనున్నట్లు విని యోగదారులహక్కుల పరిరక్షణసమితి జిల్లా అధ్య క్షుడు కర్రెహరీశ్ అన్నారు. శనివారం పట్టణంలోని సంస్థ కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వ హించగా ఆయన హాజరై మాట్లా డారు. నేటి సమాజంలో నిత్యావసరాల కోసం కొను గోలు చేస్తున్న వస్తు వులలో నాణ్యత ప్రమాణాలు లోపిస్తున్నాయన్నారు. కంపెనీల వారెంటీ, గ్యారెంటీ బిల్లులు ఉన్నా వినియోగదారుడికి జరి గిన నష్టాన్ని పొందేఅవకాశం వుందన్నారు. దుకాణాల య జమానులు నకిలీ, నాసిరకం వస్తు వులను వినియోగదారులకు అంటగట్టకుండా తమ కమిటీ పనిచేస్తుందని తెలిపారు.

అనంతరం ని యోజకవర్గ కమిటీని ఎన్నుకున్నారు. అధ్య క్షుడిగా సహజనందాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా బలుస స్వామి తోపాటు 12 మందిని కా ర్యవర్గస భ్యులుగా ఎన్నుకున్నారు. అనంతరం నియామక పత్రాలు, గుర్తింపుకార్డులు అందజేశారు.

ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

బల్మూరు, నవంబర్ 16 : మండలంలోని చెంచుగూడెం, బాణాల గ్రామాల్లో ప్రభుత్వ గిరిజనఆశ్రమ పాఠశాలలో ఖాళీగా ఉపా ధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు, బంధువులు శనివారం కోరారు. గతంలో పాఠశాలలు ప్రారంభం నాటిరీ సీఆర్టీ ద్వారా పోస్టులను భర్తీ చేసి విద్యార్థులకు విద్యా బోధ న చేయడం జరి గిందన్నారు. విద్యాసంవత్సరం ప్రారంభమై 5 నెలలు గడుస్తున్న సంబంధిత అధికారులు పోస్టులను భర్తీ చేయక పోవడంతో విద్యార్థులు ఉన్నతవిద్యను అభ్య సించడం లేదన్నారు.

రేపు ప్రజాభిప్రాయ సేకరణ

నాగర్‌కర్నూల్, నవంబర్ 16 : స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్లు, దామాషా పేర్కొనే అంశంపై ఆసక్తి కలిగిన వ్యక్తులు, బీసీ కుల సంఘాలు, ప్రజల నుంచి అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపణలను స్వీకరించడా నికి డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ భూసాని వెంక టేశ్వర్‌రావు, సెక్రటరీ సైదులు హాజర వుతున్నట్లు కలెక్టర్ సంతోష్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 18న ఉదయం 10:30 గంటలకు మహబూబ్‌నగర్ కలెక్టరేట్ మీటిం గ్‌హా ల్‌లో అందుబా టులో ఉంటారని, అభిప్రా యాలు వ్యక్తం చేయవచ్చన్నారు.

ఎన్నికల హామీలను పూర్తిచేయాలి

పెద్దకొత్తపల్లి, నవంబర్ 16 : కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీఆర్ఎస్ మండ లాధ్యక్షుడు గణేశ్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలకేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. ఎన్నికల ముందు హామీలు అమలుచేయకుండా ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. సంవత్సరం గడిచిన రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయ లేదన్నారు.

ముగిసిన ఎల్లమ్మ నాటకం

బల్మూరు, నవంబర్ 16 : మండలంలోని అనంతవరంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా గ్రామంలోని కళాకారులు ఎల్లమ్మ వీధి నాటకం శనివారంతో ముగిసింది. గత మూడు రోజుల నుంచి నాటకాన్ని ప్రజలు, వివిధ కళాకారులు తిలకించారు. అంతరించిపో తున్న కళలకు జీవంపోయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో కళకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కళాకారులు కోరారు. ఈ నాటకాన్ని వీధినాటక పంతులు కమాల్ ఖాన్, జహంగీర్‌జీ పంతులతో ఆధ్వర్యంలో విజయవంతంగా ముగిసిందని కళాకారులు సూచించారు.

సోమశిల నుంచి శ్రీశైలానికి లాంచీ

శ్రీశైలం వెళ్తున్న లాంచీ

కొల్లాపూర్ రూరల్, నవంబర్ 16 : పర్యాటకుల సౌకర్యార్థం కోసం ప్రతి శనివారం సోమ శిల నుంచి శ్రీశైలానికి లాంచి టూరిస్టులతో బయలుదేరి వెళ్లింది. ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకున్న పర్యాటకులు లాంచిలో విహారం చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. పర్యాటకులు టూరిజంశాఖ ప్రవేశపెట్టిన ఆన్‌లైన్‌లో బుక్ చేసు కోవాలని అధికారులు ఓ ప్రకటనలో కోరారు.

సమయపాలన పాటించాలని ధర్నా

మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

నాగర్‌కర్నూల్, నవంబర్ 16 : మున్సిపల్ అధికారులు సమయపాలన పాటించాలని, జిల్లా క్రీడా మైదానంలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కా ర్యాలయం ఎదుట ధర్నా చే పట్టారు. మున్సిపల్ అధికారులు సమయపాలన పా టించకుండా విధులు నిర్వర్తిస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బం దులకు గుర వుతున్నారన్నారు. అలాగే ఆరోగ్య సమస్యల దృష్ట్యా ఉదయం, సాయంత్రం పట్టణంలోని జెడ్పీ గ్రౌండ్‌లో వంద లాదిగా వాకింగ్, వ్యాయామం కోసం వస్తున్నారని, మూత్రశాలలు, వాకిం గ్‌ట్రాక్ లాంటి కనీస వస తులు లేవని తెలిపారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

హామీలను అమలు చేయకపోతే సమ్మె చేపడుతాం

నాగర్‌క ర్నూల్, నవంబర్ 16 : రెండు వారాల్లో మున్సిపల్ కార్మికులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే సమ్మె చేపడుతామని మున్సిపల్ కార్మికులు మున్సిపాలిటీ ఆవరణలో శనివారం నిరసన చేప ట్టారు. మున్సిపల్ కమిషనర్ రాతపూర్వకంగా హామీ ఇచ్చి నెలరో జులు కావస్తున్నా ఇప్పటి వరకు సమస్య పరిష్కారం కాలేదని, ఇచ్చిన హామీని నెర వేర్చకుంటే సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ 2021 నుంచి కార్మికులకు రావాల్సిన పెండింగ్ ఏరియర్స్ 43,600, జనవరి నెల నుంచి రావాల్సిన పెంచిన వేతనాలు రూ.వెయ్యి చెల్లిం చకుండా బడ్జెట్ లేదని కుంటి సాకులతో కాలం గడుపుతున్నారని ఆరో పించారు. కార్మికులకు కేట గిరీల వారీగా వేతనాలు చెల్లిం చకుండా అధికారులకు ఇష్టానుసారంగా వేతనాలు చెల్లిస్తున్నారని, ఇదేమని ప్రశ్నిస్తే పనిలో నుంచి తొలగిస్తున్నారన్నారు. ఇప్పటికైనా హామీలను నెర వేర్చకుంటే సమ్మె చేపడుతామని హెచ్చరించారు.

కార్యక్రమంలో భవాని, వెంకటయ్య, సత్యం, నర్సింహా, మహేశ్, సుభాష్, హుస్సేన్, మురళి, రామస్వామి, కృష్ణయ్య, వెంకటయ్య, ఎల్లమ్మ, లక్ష్మి, భూదేవి, కృష్ణమ్మ, వెంకటమ్మ, అలి షే తదితరులు పాల్గొన్నారు.

మోహన్‌లాల్ మృతి తీరని లోటు

అచ్చంపేట టౌన్, నవంబర్ 16 : మోహన్ లాల్ మృతి చెందడం గిరిజనసేవా, ఆర్టీసీ కార్మిక సంఘానికి తీరనిలోటని గిరిజన ఉద్యో గుల సంఘం రాష్ట్ర అసో సియేట్ అధ్యక్షుడు బిచ్యానాయక్, తులసీరాం మాజీ మున్సిపల్ చైర్మన్ తులసీరాం శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గిరిజన సంఘంలో రాష్ట్ర స్థాయినేతగా ఎదిగి విశేష సేవలు అందించారన్నారు.

ఆర్థికసాయం అందజేత

వెల్దండ, నవంబర్ 16 : మండలకేంద్రానికి చెందిన ముత్యాలమ్మ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటయ్యగౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అంద జేశారు. ఆయన వెంట నాయకులు పుల్లయ్య, రషీద్, కిష్టాల్, శ్రీను, ఆనంద్, గణేశ్ తదితరులు ఉన్నారు.

విద్యార్థుల్లో నైపుణాన్ని వెలికితీయాలి

లింగాల, నవంబర్ 16 : విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఉపాధ్యా యులు కృషి చేయాలని ఎంఈవో బషీర్‌అహ్మద్ అన్నారు. శనివారం మండలంలోని ఎంసీతండా, శాయిన్‌పేట పాఠశాలలను తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని, హాజరు శాతాన్ని పరిశీలించారు.

కొనసాగుతున్న కుటుంబ సమగ్రసర్వే

వివరాలను తెలుసుకుంటున్న వ్యవసాయ కమిషన్ సభ్యుడు కేవీఎన్‌రెడ్డి

వంగూరు, నవంబర్ 16 : ప్రభుత్వం చేప ట్టిన సమగ్ర కుటుంబ సర్వే మండలంలోని వివిధ గ్రామాల్లో కొనసాగుతున్నది. మండలంలోని కొండారెడ్డిపల్లిలో శనివారం నిర్వహిస్తున్న సర్వేలో రాష్ట్రవ్యవసాయ కమిషన్ సభ్యుడు కేవీఎన్ రెడ్డిపాల్గొని పరి శీలించారు. కార్య క్రమంలో నాయకులు వేమారెడ్డి, కృష్ణారెడ్డి, పర్వ తాలు, పంచాయతీ కార్యదర్శి క్రాంతికుమార్, ఏఈవో ప్రేమ్‌కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈవో

ఉప్పునుంతల, నవంబర్ 16 : మండలంలోని పెద్దాపూర్, లక్ష్మాపూర్ పాఠశాలలను శనివారం ఎంఈవో చంద్ర శేఖర్ సందర్శించారు. ఆయా పాఠశాలలలో తరగతి వారిగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఉపాధ్యా యులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని సూచించారు.

ఏడాదికాలంలో రెండు ప్రభుత్వ ఉద్యోగాలు

వంగూరు, నవంబర్ 16 : మండలంలోని రంగాపూర్‌కు చెందిన నర్సింహులు గ్రూప్-4లో సత్తా చాటాడు. టీజీపీఎస్ కానిస్టే బుల్‌గా హైదరాబాద్‌లో విధులు నిర్వ హిస్తూ గ్రూప్-4 పరీక్షలు వ్రాశాడు. జూనియర్ అసిస్టెంట్‌గా ప్రభుత్వం ఉద్యోగం సాధించాడు.

మండల సమాఖ్య కార్యవర్గం ఏర్పాటు

ఉప్పునుంతల, నవంబర్ 16 : మండల మహిళా సమాఖ్య నూతన కార్యవర్గాన్ని శనివారం కొత్తగా ఏర్పాటు చేశారు. మండలంలోని 34 గ్రామైక్య సంఘాల అధ్య క్షురాళ్లు, ఈసీ మెంబర్స్ సమావేశంలో పాత లీడర్లను మార్చి కొత్త లీడర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్య క్షురాలిగా లలితమ్మ, కార్యదర్శిగా సునిత, కోశాధికారిగా షాజ హాన్ బేగం, ఉపాధ్య క్షురాలిగా కమ్లి, సహాయకార్యదర్శిగా సునితలను ఎన్నుకున్నారు. కార్య క్రమంలో ఏపీఎం సైదులు, సీసీలు మల్లేశ్, , జైహింద్, అంతయ్య, గోపా ల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యాలవాడలో పశుగణన

నాగర్‌కర్నూల్, నవంబర్ 16 : మున్సిపాలిటీ పరి ధిలోని ఉయ్యాలవాడలో శనివారం పశుగణన చేప ట్టారు. భారత్ పశుదాన్ యాప్‌లో రైతులు, పశువులు, గొర్రెలు, మేకలు, కుక్కలు, కోళ్ల వివరాలను నమోదు చేసినట్లు పశువైద్యాధికారి డాక్టర్ కల్పన పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సంతోష, వీఏ అరుణ్, వీఏ సన, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వేధింపులకు గురిచేస్తే ఫిర్యాదు చేయాలి

బిజినేపల్లి, నవంబర్ 16 : మహి ళలు, విద్యార్థినులు వేధిం పులకు గురైన ధైర్యంగా ఫిర్యాదు చేయాలని షీటీం ఇన్‌చార్జి విజయలక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని గంగారం గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలో షీటీం ఆధ్వర్యంలో పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. బాధితులు 100 లేదా 8712657676 నెంబర్లకు ఫోన్ చేసి వివరాలు చెప్పవచ్చన్నారు. అదేవి ధంగా భరోసా కేంద్రం ద్వారా అందుతున్న సేవలను వివరించారు. కార్యక్రమంలో శ్రీలత, శ్రీధర్, వెంకటయ్య, జ్యోతి, ఉపాధ్యా యులు, విద్యార్థులు ఉన్నారు.

నారాయణమ్మ కాలేజీతో యువజాగృతి ఒప్పందం

తిమ్మా జిపేట, నవంబర్ 16 : ప్రముఖ నారాయణమ్మ ఇంజినీరింగ్ కళాశాలతో ఆవంచ కేంద్రంగా పనిచేస్తున్న యువ జాగృతి ఫౌండేషన్ వికాసిత్ భారత్ కార్య క్రమంలో భాగంగా విద్యా భివృద్ధి, ఉపాధి అవకా శాల కోసం రెండు సంస్థలు కలిసి పనిచేస్తాయని ఫౌండేషన్ ప్రతినిధి పరమేశ్ తెలిపారు.

లక్ష్యానికి అనుగుణంగా పనిచేయాలి

తాడూరు, నవంబర్ 16 : ఉపాధి పనులకు సంబంధించి ముందస్తు ప్రణా ళిక రూపొందించుకొని పనులను చేపట్టాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అదనపు అధికారి రాజేశ్వరి అన్నారు. శనివారం మండలంలోని ఇంద్రకల్‌లో ఉపాధి హామీ ద్వారా నిర్వహిస్తున్న నర్స రీని పరిశీలించారు. కార్య క్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో బ్రహ్మాచారి, ఏపీవో చంద్రసిద్దార్థ పాల్గొన్నారు.

వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

అచ్చంపేట రూరల్, నవంబర్ 16 : మండలంలోని చెన్నారం శివారులో సత్యాసాయి సేవా మందిరంలో ఆదివారం ఉచితనేత్ర వైద్యశిబిరం నిర్వహిస్తామని నిర్వాహకుడు శివప్రసాద్ గురుడు తెలిపారు. శంకర కంటి దవాఖాన, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, సత్యసాయి సేవాసంస్థ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వ హిస్తామని తెలిపారు.

ఇంజినీరింగ్ విద్యార్థికి ఆర్థికసాయం

బిజినేపల్లి, నవంబర్ 16 : మండలంలోని గుడ్లనర్వకు చెందిన ఇంజినీరింగ్ విద్యార్థిని సౌజన్యకు పాలెం గ్రామానికి చెందిన క్లాస్‌మేట్ క్లబ్ సౌజన్యంతో గాడి సురేందర్, సూర్యకళ శనివారం రూ.15వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మైనోద్దీన్, చంద్ర మోహన్ రెడ్డి రాజు, రాఘవేందర్, కృష్ణయ్య, సూర్యకళ, సంధ్య, గాయత్రి తదితరులుఉన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

నాగర్‌కర్నూల్, నవంబర్ 16 : జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ చదువుతున్న మొదటి సంవత్సరం పేద విద్యార్థులకు సీనియర్లు ప్రిన్సిపాల్ రమాదేవి చేతుల మీదుగా పాఠ్య పుస్తకాలను అందజేశారు. ఉస్మానియా మెడికల్ కాలేజీకి చెందిన ప్రొఫెసర్ అండ్ హెచ్‌వోడీ అనాటమీ విభాగం డాక్టర్ మహిత సహకారంతో సీనియర్ విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు.

ప్రిన్సిపల్ చేతుల మీదుగా పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం